

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
రంగారెడ్డి
శనివారం | జనవరి 27 2024 | www.navatelangana.com



ఘనంగా గణతంత్ర వేడుకలు



- జాతీయ జెండాను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక
- అనంతరం ప్రగతిపై సందేశం
- వేడుకల్లో అలరించిన విద్యార్థుల నృత్యాలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రోత్సాహక పత్రాలు
- నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. నవ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసుకొంటూ సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు వేసుకొని, ప్రణాళికలు రచించుకుని ప్రగతి మార్గంలో ప్రయానిస్తున్నామని ఆయన తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాయలంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. ముందుగా పోలీసుల నుంచి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం కలెక్టర్ ప్రగతిపై మాట్లాడారు.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుందన్నారు.

నూతన ప్రభుత్వం కొలువుదీరిన కేవలం రెండవ రోజునే రాష్ట్ర మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ బస్సులలో వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రయాణించుటకు అమలు చేసిందన్నారు. పథకం ప్రారంభం నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో సుమారు కోటి మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారని తెలిపారు.

ప్రస్తుత అవసరాలకు పెరిగిన వైద్య ఖర్చులకు తగ్గట్టుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్న సేవలను మరింత విస్తృత పరిచి రూ. 5 లక్షల నుంచి పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాన్ని అభయహస్తం పేరుతో అమలు చేయుటకు గత శాసన సభ సమావేశాలలో ఆరు గ్యారంటీలకు చట్ట బద్దత కల్పించినట్టు తెలిపారు. జిల్లాలో మహాలక్ష్మి పథకానికి 4 లక్షల 56 వేల 839 దరఖాస్తులు, రైతు భరోసా పథకానికి 3 లక్షల 17 వేల 788 దరఖాస్తులు, గృహజ్యోతి పథకానికి 3 లక్షల 99 వేల 866 దరఖాస్తులు, చేయూత పథకానికి లక్ష ఒక వెయ్యి 16 దరఖాస్తులు, 500 రూపాయల గ్యాస్ పథకానికి 4 లక్షల 32 వేల 676 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి 3 లక్షల 91 వెయ్యి 023 దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. జిల్లాలో అభయహస్తం పథకం ద్వారా 20 లక్షల 99 వేల 208 దరఖాస్తులు అందాయని వివరించారు. "రైతు భరోసా" పేరుతో పాటు పెట్టుబడి సహాయాన్ని ఎకరానికి ఏటా రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచడానికి ప్రణాళికలు రూపొందించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంకా పటిష్టంగా అమలు చేయటానికి అంకిత భావంతో, నీతి నిజాయితీ, నిస్వార్థంగా, పారదర్శకంగా పని చేస్తూ జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.







ప్రతీ పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ప్రతీ పౌరుడు తన హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశాభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిందని అన్నారు. భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ విపులంగా చర్చించి, సవరణలు చేసి ఆమోదించబడిన భారత రాజ్యాంగాన్ని అమలుపరచుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం అవతరించడం జరిగిందన్నారు. భారత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని హక్కుగా పొందుటకు రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా జిల్లాలోని 566 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో 57 బృందాల ద్వారా 2,84,275 దరఖాస్తులను స్వీకరించి 1209 మంది సిబ్బందితో ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్టు తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు రైతు భరోసా పథకం లో భాగంగా 2023-24 రబీ సీజన్ కు 2,95,796 మంది రైతులకు రూ.322.76 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఇప్పటివరకు 1,68,085 మంది రైతులకు రూ.95.48 కోట్లు జమ చేశామని వివరించారు.

ఆర్థిక పునరావాసం పథకం కింద 26 మంది దివ్యాంగులకు రూ.17 లక్షల 50 వేల ఆర్థిక సహాయం కలెక్టర్ అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 539 స్వయం సహాయక సంఘాలకు రూ.28 కోట్ల 75 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా స్త్రీ నిధి ద్వారా 331 స్వయం సహాయక సంఘాలకు రూ.6 కోట్ల 20 లక్షల చెక్కును ఆయన అందజేశారు.

గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పూడూరు ఆదర్శ పాఠశాల, వికారాబాద్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంఘం లక్ష్మీబాయి, కొత్తగడి రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ , లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాజీవ్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బైండ్ల విజయకుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

వచ్చే నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. గురువారం కాటేదాన్‌లోని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యాలయంలో బంద్ కరపత్రం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం అని అన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామని తెలిపారు. మోడీ వైఫల్యాలను ఇంటింటికీ వెళ్లి లక్షలాది కుటుంబాలకు వివరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ కార్మికుడిపై ఉందన్నారు. మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానని మాటలను మర్చిపోయా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీని పట్టణాలకు వర్తింప జేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి తిరిగి యథావిధిగా పాత కార్మిక చట్టాలను కొనసాగించా లన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టినటువంటి స్కీమ్స్ అన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు, కార్యదర్శి ఎం. చంద్రమోహన్, ఉపాధ్యక్షులు రుద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.పార్వతి, పి. శ్రీనివాస్, జంగయ్య, భాస్కర్, ప్రేమాజీ, తదితరులు పాల్గొన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెల 16న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్ కోరారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ట్రేడ్ యూనియన్స్, వ్యకాస ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను పట్టిం చుకోవడం లేదన్నారు. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామ ని చెప్పి మోసం చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యులపై భారం మోపిందన్నారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వచ్చే నెల 16న నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్తయ్య, రఘురాం, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన ఎస్పీ

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్పీ కార్యాలయంపై వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అందరూ కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రవీందర్‌రెడ్డి, పోలీసులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శంషాబాద్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-శంషాబాద్

75వ భారత గణతంత్ర వేడుకలు శంషాబాద్ మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు కార్యాలయాలు వీధి వాడల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ నీలం మోహన్, ఎంపీడీవో వసంతలక్ష్మి, ఎంపీవో ఉషా కిరణ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద నాగమణి, శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయం ఆర్‌జీఐఏపీఎస్ వద్ద నారాయణరెడ్డి, రామచంద్రరావు ఎయిర్‌పోర్టులో సీఈవో జీహెచ్ఐఏఎల్ సీఈఒ ప్రదీప్ ఫణికర్ జాతీయ జెండాను ఎగురవేశారు. శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కే. సుష్మ మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్, కమిషనర్ భోగేశ్వర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సుల్తాన్‌పల్లిలో సర్పంచ్ దండు ఇస్తారి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.

పెద్ద గోల్కొండ ఉపసర్పంచ్ పాఠశాలకు ఎల్ఈడి బహూకరణ

మండల పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామ ఉపసర్పంచ్ ఆ నేగౌని స్వరూపగౌడ్ పాఠశాల విద్యార్థులకు రూ.32 వేలు సొంత డబ్బులతో ఎల్ఈడి టీవీని బహుకరించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.లక్ష్మయ్య పాల్గొన్నారు. ఓయాసి స్కూల్ అఫ్ ఎక్స్ లెన్స్ పాఠశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ ఉమాదేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ హెల్త్ సైకాలజీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మీనా హరిహరన్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్కూడ గ్రామ సర్పంచ్ సునిగంటి సిద్దులు మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, పాల్గొన్నారు. ఓయాసిస్ వార్షిక స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విన్నర్లుగా నిలిచిన వారికి పతకాలతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో 75వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, కిసాన్ మోర్చా మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

























ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్



నవతెలంగాణ-కోట్‌పల్లి, మోమిన్‌పేట్

గణతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకొని మోమిన్ పేట్ తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి సేవలను గుర్తించిన అధికారులు శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా స్థాయి అధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ఆయన సంతోషం వ్యక్తపరిచాడు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌లో పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఏ.వెంకట్ రాం గౌడ్ శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేత

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





నవతెలంగాణ-ధారూర్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగు లుగా ఎంపికైన మండల కేంద్రంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్లో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేష్‌లకు ఎస్పీ ఆఫీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన వారికీ ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అందజేశారు. వారు మాట్లాడుతూ..విధి నిర్వహణలో క్రమ శిక్షణ ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుదనం ప్రతిభావంతమైన కృషిని గుర్తిస్తూ ప్రశంసా పత్రాల పొందడం వల్ల మరింత ఉత్సాహంతో పని చేస్తామని వారు తెలిపారు.

ఉత్తమ తహసీల్దార్‌గా మర్పల్లి తహసీల్దార్





నవతెలంగాణ-మర్పల్లి

మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న తహసీల్దార్ గణేష్ ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రభుత్వ కార్యక్రమాల అమలును గుర్తించి ప్రభుత్వం ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహసీల్దార్ గణేష్, ఉప తహసీల్దార్ రమేష్‌కు కలెక్టర్ ఉత్తమ అవార్డులు అందించారు.

ఉత్తమ ఆర్డీవోగా తాండూరు ఆర్డీవో



నవతెలంగాణ-తాండూరు

ఉత్తమ ఆర్డీవోగా తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సం దర్భంగా ఉత్తమ ఆర్డీవోగా అవార్డును అందించారు. తాండూరు ఆర్డీవో శ్రీని వాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం తనకు ఉత్తమ అవార్డు అందించడం గ ర్వించదగ్గ విషయమన్నారు. ఈ అవార్డు తనకు బాధ్యత మరింత పెంచింద న్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతాధికారుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానన్నారు.

ఊరురా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-కోట్‌పల్లి/మోమిన్‌పేట్



ఊరూరా గణతంత్ర వేడు కలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఆంజనేయులు, ఎస్సై విఠల్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వసంత వెంకట్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో రక్తదానం మిన్న



- ఆర్బీఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

అన్ని దానాల కంటే గొప్పది రక్తదా నం అని సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంతీయ మర్వాడి యువమంచ్ తాండూరు వారి ఆధ్వర్యం లో శుక్రవారం నిర్వహించిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, రాడికల్ బయో ఆర్గనిక్స్ లిమిటెడ్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రాణాపాయ స్థితి లో ఉన్న వారిని కాపాడేందుకు రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. అన్ని దానాల కంటే గొప్పది రక్తదానం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఇతరులను ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాలన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి







- ఊ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- తాండూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వేడుకల్లో అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు



నవతెలంగాణ-తాండూరు

విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడం తో పాటు వారి నైపుణ్యాలను వెలికితీయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. తాండూరులో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో అధికారికంగా నిర్వహిం చిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా పట్టణ కేంద్రంలోని వివిధ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ..తాండూర్ పట్టణంలో అన్ని పాఠ శాల విద్యార్థులు చక్కటి సంస్కృతీ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడం తో పాటు వారి నైపుణ్యాలను వెలికి తీసే ప్రయత్నమన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అందరికీ అభినందనలు తెలిపారు. చదువుకున్న వాళ్ళు రాజకీయాల్లోకి వస్తే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరిచిన అంశాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, రవి గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, అమేర్ అబ్దుల్లా, ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాల యాజమాన్యం విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేఆర్ యూత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు



కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు



మెథడిస్ట్ చర్చి వద్ద పాస్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో సంఘ పెద్దలు



ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు



అంగన్‌వాడీ కేంద్రంలో



బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు గఫార్



సిరిపురంలో విద్యార్థులతో గ్రామస్తులు

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గణేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బట్టు లలిత రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం మధుకర్, ప్రభుత్వ కార్యాలయాలంలో ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సెంటర్ల ముందు అంగన్‌వాడీ టీచర్లు, కాంగ్రెస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్, బీజేపీ కార్యాలయం ముందు మండలాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ కార్యాలయం ముందు పట్టణ అధ్యక్షుడు గఫార్, యువజన సంఘాల అధ్యక్షులు, జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ముందు ప్రిన్సిపాల్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ప్రోత్సాహంతోనే విద్యార్థుల్లో పట్టుదల



- రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్

10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-కుల్కచర్ల

ప్రోత్సాహంతోనే విద్యార్థుల్లో మరింత పట్టుదల పెరుగుతుందని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్‌స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో బీసీ వసతిగృహం వార్డెన్ శ్రీనివాస్, చాకలి వెంకటయ్య, ధనుంజయ్ రాఘవేంద్ర చారి, బుక్క జావిద్, రఫీ, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్‌కు ఉత్తమ సేవా పురస్కారం



నవతెలంగాణ-పరిగి

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని తెలంగాణ జైళ్ల శాఖలో విధి నిర్వహణలో బాధ్యతయుతంగా విధులు నిర్వహి స్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం. రా జ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం అందుకు న్నారు. హైదరాబాద్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల కార్యక్రమంలో జైళ్ల శాఖ డీజీపీ డా.సౌమ్య మిశ్రా చేతుల మీ దుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని తీసుకు న్నారు. ఉత్తమ సేవలు అందించినందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు జైళ్లశాఖ వర్గాలు తెలిపాయి. పురస్కారాలు అందుకున్న పరిగి జైల్ సూపరింటెండెంట్ రాజకు మార్ ను జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీడా. శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీపీ రాంచంద్రం అభినందించారు.

పరిగి మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు









నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిగి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వ కార్యాలయంలో ప్రయివేట్ పాఠశాలలో కార్యాలయంలో జెండాను ఎగరవేశారు. చిన్నారులు వివిధ వేషాధరణలతో పాల్గొన్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు. వివిధ వేష ధారణలతో చిన్నారులు అందర్ని ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహరి కోట నుండి నింగిలోకి రాకెట్లను పంపిస్తున్నామని. విదేశాలు సైతం మన ప్రాంతం నుండి తమ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిస్తున్న స్థాయికి ఎదిగామన్నారు.



మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, ఎంపీపీ అరవింద్ రావు, జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు వెంకటేష్, ఎదురే కృష్ణ, జరుపుల శ్రీనివాస్, మునీర్, ఎరడపల్లి అనసూయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డు అందుకున్న సాతిరి స్వామి



నవతెలంగాణ-మంచాల

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మంచాల మండల టెక్నికల్ అసిస్టెంట్ సాతిరి స్వామికి జిల్లా ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిభాసింగ్, డీఆర్‌డీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం కందుకూరు మండలం కొత్తగూడలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.

నవతెలంగాణ-కందుకూరు



ఉత్తమ అవార్డు అందుకున్న శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలో ఉత్తమ సేవలు అందించిన ఎంపీడీవో వెంకయ్యకు 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య మాట్లాడుతూ ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం, కలెక్టర్‌తో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ంండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

కారు దిగి హస్తం గూటికి..

బీఆర్ఎస్ యూత్ సభ్యులు

- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ చేరికలు
- కాంగ్రెస్ నాయకులు బైరిక రమాకాంత్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీదేడు గ్రామ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సడమనీ శివతో పాటు 10 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు రమా కాంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో పని చేయడం కోసం కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సుడమని శివ, లింగం, గణేష్, వాసు, చింత కాయల విక్రమ్, రాచకొండ లక్ష్మన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డి.రామకృష్ణ, జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

- చెన్నరెడ్డిగూడ సర్పంచ్ అంబోత్ కిషన్ నాయక్, ఎంపీటీసీ కాత్రోత్ పరంగా



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని చెన్నరెడ్డి గూడ గ్రామంలో రేగుల కుంట నుంచి ఆరుట్ల వరకు ఫార్మేశన్ రోడ్డు పనులు ప్రారంభించినట్టు సర్పంచ్ అంబోత్ కిషన్ నాయక్, ఎంపీటీసీ కాత్రోత్ పరంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగులకుంట నుంచి ఆరుట్లకు డొంక రోడ్డు ఉంది కానీ ఆ రోడ్డుపై మట్టి రోడ్డు లేకపోవడంతో రాకపోకలకు ప్రజలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు మండల పరిషత్ నిధులతో రూ.లక్షా, 60 వేలతో ఫార్మేశన్ రోడ్డు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరక్టర్ జెనీగ వెంకటేష్, ఉప సర్పంచ్ పిడుగు పరమేష్, వార్డు సభ్యులు ఆర్.శంకర్, బెల్లీ శ్రీశైలం, దేవసోత్ రాములు, గ్రామస్తులు కాత్రోత్ బహదూర్, గ్యర దేవేందర్, మహమ్మద్, శ్రీను, స్వామి, గోపాల్ , లక్ష్మి, సురేష్, వేణు, శ్రీశైలం, ప్రదీప్, ప్రసాద్, ప్రసాద్, లక్ష్మన్, వెంకటేష్, మల్లేష్ తదితులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ జాతీయ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి కౌన్సిలర్లు శ్వేతా పండు రంగారెడ్డి, వాణి ప్రకాష్‌గుప్తా, రాధా బాలకృష్ణ, సంధ్యారాణి అశోక్ కుమార్, చంద్రమౌళి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సీహెచ్ అశోక్, శ్రీనాథ్‌గౌడ్, వెంకటరెడ్డి, రజని శ్రీనివాస్, మహమూద్, వివిధ కాలనీవాసులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మొయినాబాద్

మండల కేంద్రంలోని శివానగర్ కాలనీలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాలనీ అధ్యక్షులు బొక్క నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలాపించి, మహనీయులను స్మరిస్తూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఆప్యాయంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు మందడి చంద్రారెడ్డి, భారత్ కిసాన్ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ సామ మాధవరెడ్డి, కాశారవు, రత్నాకర్ రెడ్డి, మహరాజ్ గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రాత్రికిరాత్రే కుంటకట్ట మాయం

- రెవెన్యూ ఇరిగేషన్, పోలీసులకు సవాలు విరుస్తున్న మట్టి అక్రమ దారులు..
- కేసుల భయం అసలే లేదు...
- రాజకీయ నాయకులు అండదండలు పుష్కలం
- ప్రభుత్వ భూములు మట్టి స్వాహా
- రోడ్లమీద టిప్పర్ల శబ్దాలు.. లక్షల రూపాయల విలువచేసే సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణాలు ధ్వంసం







నవతెలంగాణ-కందుకూరు

రాత్రికి రాత్రే కుంట కట్ట మాయం చేసినా, అడిగేనాథుడే కరువయ్యారు. మట్టి అక్రమ దారులు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసులకే సవాల్ విరుస్తున్నారు. వీరికి అదుపు, అడ్డే లేదు. కేసుల భయం అసలే లేదు. వీరి ఆగడాలకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉంటున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. సాగు భూములకు నీటిని అందించే కుంటలు కబ్జాకు గురవుతున్నా, అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కుంటకట్టను తవ్వి చదును చేస్తున్న సంబంధిత అధికారులు తమకు పట్టనట్టే ఉన్నారు. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామ శివారులో 30 ఏండ్ల క్రితం ఇక్కడ కుంట కట్ట నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో కుంట కట్ట నిర్మించినట్టు తెలుస్తోంది. కుంట కట్టా గతంలో సాగు భూములకు నీరు అందించేదిగా తెలిసింది. ఇలాంటి కుంట కట్ట ధ్వంసం చేశారు మట్టి అక్రమ దారులు..

జేసీబీలతో మట్టి తవ్వకాలు..

కుంట కట్టను నాలుగు రోజుల క్రితం నుంచి ఐదారు జేసీబీలు, సుమారుగా 30 నుంచి 40 టిప్పర్లలో కుంట కట్ట మట్టి తవ్వకాలు జరుపుతున్నారని తెలిసింది. ఈ మట్టిని ఇతర ప్రాంతాలకు, ఇటుక బట్టి వ్యాపారస్తులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు ఫాం భూముల్లో మట్టి నిలువ చేసి గుంతలు, మిట్టలు పూడ్చడానికి మట్టిని అక్కడ పోస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క టిప్పర్ మట్టిని సుమారుగా రూ.10 నుంచి12 వేల వరకు అమ్ము కుంటున్నట్టు తెలిసింది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్టు పలువురు విమర్శిస్తున్నారు.

కుంట కట్టా ఆనవాళ్లు లేకుండా ధ్వంసం

కుంటకట్టా ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేశారు. ప్రస్తుతం అలుగే మిగిలింది. మట్టి అక్రమార్కులు కుంట కట్టాను ఆనవాళ్లు లేకుండా చేశారు. ప్రస్తుతం కుంట కట్టను అక్రమ మట్టి దారులు ఆనవాళ్లు లేకుండా చేశారు. కొన్ని రోజులగా కుంటకట్ట తవ్వకాలు కొనసాగిస్తున్నారనీ సంబంధిత అధికారులు మాత్రం ఇక్కడ కన్నెత్తి చూడక పోవడం, అటవీప్రాంతం లాగా ఉండడంతో రాత్రి రాత్రే కుంటకట్ట మాయం చేశారు. ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఉందా, లేదా అనే సందేహం కలుగుతుందని రైతులు అంటున్నారు. ఇటీవల స్థానిక రైతులు గమనించడంతో విషయం వెలుగు చూసింది. ఇదంతా స్థానిక అధికారుల అండదండలతోనే కొనసాగుతుందని స్థానికులు ఆరో పిస్తున్నారు. 30 ఏండ్ల క్రితం పునరుద్ధరించిన కుంట కట్ట బాగోగులు పట్టించుకున్న వారే లేకపోవడంతో ఈ మట్టి తవ్వకాలు జరుపు తున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసుల సహకారంతోనే అక్రమ మట్టి తవ్వకాలు జరుగు తున్నాయని కొందరు ఆరోపి స్తున్నారు. ప్రభుత్వ భూములలో అక్రమ మట్టి తవ్వకాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. పంటలు పండించుకొని కుటుం బాన్ని పోషించడానికి ఇచ్చినటు వంటి అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అధికారులు మాత్రం పట్టినట్టు వివరిస్తున్నట్టు తెలుస్తుంది. టిప్పర్లు, జేసీబీలు పట్టుకున్నట్టే పట్టుకొని, విడిచిపెట్టడంతో ఈ అక్రమ మట్టి తవ్వకాలు జోరు అందుకుంటు న్నాయనీ విమర్శలు వినిపిస్తున్నాయి. మరి సామాన్య రైతుల పరిస్థితి ఏమిటి అని సందేహం కలుగుతోందని మండల ప్రజలు అంటున్నారు.



అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం

కుంటకట్ట మాయం చేసిన మట్టి తవ్వకాలు జరిపిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం. ఆర్ఐనీ పంపించి విచారణ జరిపి అక్రమార్కులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని పోలీసులకు తెలియజేస్తాం.

గోపాల్, కందుకూరు తహసీల్దార్

కుంట ఆనవాళ్లను పరిశీలిస్తాం

కుంట కట్ట మాయం చేసిన ఆనవాళ్లను పరిశీలిస్తాం. రెవెన్యూ రికార్డులలో ఉందా, లేదా, ఎఫ్ టీఎల్ కిందికి వస్తుందా, రాదా అని పరిశీలిస్తుస్తాం. ఆ తర్వాత తగు చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాం.

హబీబ్ , ఇరిగేషన్ ఏఈ

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



- ఎంపీపీ జాటోత్ నర్మదాలచ్చిరాం, జడ్పీటీసీ మర్రి నిత్యనిరంజన్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

మంచాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఇంద్రా క్రాంతి పథకం, మండల విద్యా వనరుల కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు ఎంపీపీ జాటోత్ నర్మదాలచ్చిరాం, జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీణివాస్, తహసీల్దార్ ఎంవీవీ ప్రసాద్ రావు, ఎంపీవో తేజ్ సింగ్, సుపరింటెండెంట్ జంగయ్య, ఏపీవో వీరాంజనేయులు, ఏపీఎం శోభ, ఎంపీటీసీలు ఎడమ నరేందర్ రెడ్డి, లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, చీరాల రమేష్, పల్లాటి జయనందము, వేదిరే మధుసూదన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అని రెడ్డి జగన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, సీఆర్‌పీలు కె. జగదీష్, కె.గిరి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, మంచాల గ్రామ పంచాయితీ కో-ఆప్షన్ సభ్యులు ఆశ్వాల బాల్‌రాజ్ పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా

- ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప

కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-చేవెళ్ల

టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రంగారెడ్డి జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం ఆదివారం చేవెళ్లలోని మారికా హై స్కూల్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాపితంగా టీఎస్ యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ముఖ్య అతిథులు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్. దుర్గాభవాని, రాష్ట్ర కార్యదర్శి ఈ.గాలయ్య, ఆత్మీయ అతిథులుగా చేవెళ్ల ఎంపీపీ మల్గారీ విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో విద్యారంగా అంశాలపై చర్చ చేసి ప్రభుత్వానికి సమస్యల పరిష్కారానికి ప్రతిపాదన చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ బళ్ళల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. తాగునీరు సౌకర్యం కల్పించి, మూత్రశాలలు నిర్మించాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులందరికీ సకాలంలో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఇవ్వాలన్నారు. అలాగే ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలు నిర్వహించాలి, పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఖాళీలా భర్తీకై మెగా డీఎస్సీని ప్రకటించి, అన్ని మండలాలకు ఎంఈఓలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు నర్సిములు, అక్బర్, గణేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

హక్కులతో పాటు బాధ్యతలు మరువొద్దు : సీఐ





నవతెలంగాణ-ఆదిభట్ల

ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు, బాధ్యతలు మరువొద్దు అని సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో భారత రాజ్యాంగ 75 వ గణతంత్ర దినోవ్సవ వేడుకలు సందర్భంగా సీఐ జాతీయ జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ కృషితోనే మన మందరం భారత రాజ్యాంగ హక్కులు సాధించామన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులు పొందుతూనే, బాధ్యతలు మరవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్‌రావు, రాజు, వెంకటేష్, కృష్ణయ్య, బాల్‌రాజ్, హెడ్ కానిస్టేబుల్ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేయాలి

మంచాల పీఏసీఎస్ డైరక్టర్ జేనిగ వెంకటేష్



నవతెలంగాణ-మంచాల

వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరినట్టు మంచాల పీఏసీఎస్ డైరక్టర్ జేనిగ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గారిని కలిసిన సందర్భంగా వ్యవసాయ అభివృద్ధి కోసం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రుణాలపై చర్చించగా, మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీటసీ ఎడమ నరేందర్ రెడ్డి, లింగంపల్లి, నోముల ఎంపీటీసీ పల్లాటి జయనందము, లింగంపల్లి సర్పంచ్ పేర్క వినోద మూర్తి, మంచాల వార్డు సభ్యులు పందుగుల లింగంగౌడ్ తదితరులున్నారు.

శంకర్‌పల్లిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నవతెలంగాణ-శంకర్‌పల్లి

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకర్‌పల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో పాఠశాలల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సురేందర్, ప్రభుత్వ ఆస్పత్రి ముందు డాక్టర్ రేవతి, సొసైటీ కార్యాలయం ఎదుట చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట చైర్మన్, పోలీస్ స్టేషన్ ఎదుట సీఐ వినాయక్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయం ఎదుట ఎంఈఓ సయ్యద్ అక్బర్, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వాడవాడలా జాతీయ జెండావిష్కరణ





నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య జాతీయ జెండావిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంపై సాయిరాం, ఎంపీపీ విజయలక్ష్మి, ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి జెండావిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. వారివారి కార్యాలయలపై ఆయా కార్యాలయ అధికారులు జెండావిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద, బాబు జగ్జీవన్‌రావుల విగ్రహ సమీపంలో సంఘం నాయకులు కలిసి జాతీయ జెండావిష్కరించారు. పలుచోట్ల ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలిచ్చిన మహనీయులు ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేవెళ్ల మండలంలోని 37 గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండావిష్కరించారు.

తబ్రేజ్‌కు ఉత్తమ డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా ప్రశంసా పత్రం



నవతెలంగాణ-ధారూర్

మండల కేంద్రం ధారూర్‌కు చెందిన తబ్రేజ్ ధారూర్ అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఎన్నికయ్యాడు. తబరేజ్‌కు జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి

శనివారం | జనవరి 27 2024 | www.navatelangana.com

ఉత్తమ ఉద్యోగిగా మండల డిప్యూటీ తహసీల్దార్



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ కుమార్ శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానన్నారు.

'ప్రతి ఒక్కరూ సేవాగుణంతో మెలగాలి'



నవతెలంగాణ-కోట్‌పల్లి

సేవచేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుంది అందరికి ఉండదని ప్రతి ఒక్కరూ సేవాగుణంతో మెలగాలని నిరూపించారు. బానోత్ సుశీల శంకర్ నాయక్, వారి కుమారుడు నవీన్ కుమార్ నాయక్, మండల పరిధిలోని బార్వాద్ తండాకు చెందినవారు. తన సొంతగ్రామానికి సేవచేయాలని నిర్వహించుకున్నవారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం దాదాపు 20 వేల విలువైన బెంచీలు పాఠశాలకు బహుకరించారు. గ్రామానికి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని తెలిపారు. ఇలాంటి వారందరూ ముందుకు రావాలని ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కవితా మోహన్ సింగ్, అంగన్‌వాడీ టీచర్ మంజూల, యువనాయకులు భార్గవ్, నరేష్, శ్యామ్, మనోహర్, విద్యార్థులు తదితరులున్నారు.

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా మండల తహసీల్దార్



నవతెలంగాణ-కొడంగల్

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన కొడంగల్ మండల తహసీల్దార్ బి. విజయ్ కుమార్‌కి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన మండల తహసీల్దార్ విజయ్ కుమార్‌కు కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్‌పిఎస్. కోటిరెడ్డి, బీసీ కమిషన్ మెంబర్ శుభ ప్రద్ పటేల్‌ల ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందించారు. తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపిక కావడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేసి ఆమె గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం అభివృద్ధికి ప్రత్యేక కృషి



- కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి
- ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం

నవతెలంగాణ-కుల్కచర్ల

శివాలయం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ సభ్యులకు శివాలయం నిర్మాణానికి తనవంతుగా రూ.50వేలు అందజేశారు. ఆయనను వీరశైవ లింగాయత్ నాయకులు ఘనంగా సత్కరించారు. కుమ్మరిస్వామి మాట్లాడుతూ...మంచి కార్యక్రమాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. వీరశైవ లింగాయత్ సభ్యులున్నారు.

మోత్కూర్‌లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మోత్కూర్‌లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని సర్పంచ్ గెరిగంటి కేశవులు, వైస్ ఎంపీపీ జి.మల్లేశం ఉప సర్పంచ్ కరణం శ్రీకాంత్ రావ్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు గ్రామపెద్దలు పీఏసీఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్‌లు యువజన సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో గణతంత్ర వేడుకలు





నవీన ఆదర్శ పాఠశాలలో వివిధ వేషధారణలో విద్యార్థులు



హస్నాబాద్‌లో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పకీరప్ప



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీ ఎస్ చైర్మన్ కటకం శివకుమార్

నవతెలంగాణ-కొడంగల్

మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని కాడా కార్యాలయంలో కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడీఏ శంకర్ రాథోడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ సైదులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపల్లి నుండి పెద్ద ఎత్తున విద్యార్థి, విద్యార్థులు ప్రభాత భేరి నిర్వహిస్తూ రావుల పల్లి వీధులలో తిరుగుతూ కార్యాలయాలు, ప్రాథమిక పాఠశాలల్లో పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా జడ్పీహెచ్ఎస్ రావులపల్లి పాఠశాల ఆవరణలో పతాకావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్యామలమ్మ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అశోక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, విద్యాభిమాని చెన్న బస్వారెడ్డి వేదికను అలంకరించారు. ఉపాధ్యాయులు అనంతలక్ష్మి,వెంకటేశం, ముత్యప్ప , అశోక్ కుమార్, గీత నరేందర్, శ్రీవాణి, అంజ నాయక్ శుక్లాదేవి,శ్రీనివాస్, భ్రమరాంబ, శంకర్ ,దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి



- సర్పంచ్ లక్ష్మీ ఆనంద్
- జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అఖిల శివ సాయికి సన్మానం

నవతెలంగాణ-కుల్కచర్ల

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. మండలం ముజాహిద్ పూర్‌లోని మోడల్ స్కూల్‌కు చెందిన అఖిల శివ సాయి అండర్ 19 విభాగంలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అఖిల శివ సాయిని పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ...విద్యార్థులను ప్రోత్సహించడంతో వారిలో మరింత పట్టుదల పెరుగుతుందన్నారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, ఉప సర్పంచ్ చంద్రభూపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి చూపాలి





- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి

నవతెలంగాణ-ధారూర్

యువత క్రీడలపై ఆసక్తి చూపాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరా రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలను వదిలి క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. త్వరలో మండల కేంద్రంలో జిల్లా స్థాయి కుస్తీ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మెంబర్ అజీమ్, సర్పంచ్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు బాబాఖాన్, బుజ్జయ్య గౌడ్, మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముజాఫర్, నాయకులు యూనిస్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట్ మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







నవతెలంగాణ-నవాబుపేట

నవాబుపేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ న్యాలం విజయలక్ష్మి ప్రకాశం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సత్య సిద్ధాంతిని పాల్గొన్నారు. మండల పరిధిలోని పులు మామిడి గ్రామం ప్రాథమిక పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు గోపాల్, ముఖ్య అతిథిగా సర్పంచ్ విమల రంగారెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందింస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో దాతలు ముందుకొచ్చి విద్యార్థులకు తమ వంతు సహాయం అందించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. నేడు కరుణాకర్ అందించిన సహ కారానికి ఆమె అభినందించారు. యూనివర్సల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అధినేత సుట్టాకుల కరుణాకర్ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు టై బెల్ట్, ఐడి కార్డ్ పంపిణీ చేశారని తెలిపారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ నాగిరెడ్డి, ఎంపీపీ కాలే భవాని, తహసీల్దార్ జయరాం, ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎస్ఐ భరత్ భూషణ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు విద్యార్థులున్నారు.



పరిగి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో శుక్రవారం గణతంత్ర వేడుకల సందర్భంగా ఆయన జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పరిగి

వింటేజ్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు







నవతెలంగాణ-కోట్‌పల్లి/ మోమిన్‌పేట్

మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని వింటేజ్ సెంట్రల్ స్కూల్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వివిధ వేషధారణాలతో నాట్యాలు నిర్వహించి మిఠాయిలు పంచుకొని సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అనిత శ్రీధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు షాహేద, ఉస్మాన్, మనీష, పద్మ, దిలేశ్వర్ రాం, ఫ్రాన్సెస్, స్టీపెన్, పూర్ణ, షబాణ, నర్సింగ్ రాం, వెంకటేష్, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి మృతి సమాజానికి తీరని లోటు







- ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి మృతి సమాజానికి తీరని లోటని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలం బండవెల్కిచర్ల సర్పంచ్ శిరీష భర్త ఉపాధ్యాయుడు జనుపల లక్ష్మారెడ్డి శుక్రవారం రామచంద్రపురం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. పాడే మోసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు లక్ష్మారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించారు.

కోట్‌పల్లి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆశాజ్యోతి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై స్రవంతి, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద పాఠశాలలలో పంచాయతీ కార్యాలయాల వద్ద జెండా ఎగురవేశారు. బార్వాద్, మోత్కుపల్లి, బార్వాద్ తండా, కరీంపూర్, ఇందోల్, ఒగ్లపూర్ తదితర గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచులు, అధికారులు ఘనంగా నిర్వహించారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష, నాయకులు వెంకటేష్, పురుషోత్తం, ముసలయ్య, షఫీ ఉన్నిసబేగం, బుగ్గరాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమ్మదగ్గ తెలుగు దినపత్రిక

5

రంగారెడ్డి - వికారాబాద్

శనివారం | జనవరి 27 2024 | www.navatelangana.com

విద్యార్థులకు బూట్లు అందజేత

నవతెలంగాణ-కేశంపేట



మండల పరిధిలోని లింగంధన గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దాత చిలుక మర్రి ప్రశాంత్ రెడ్డి బూట్లు అందజేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు బూట్లు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతాప్, ఉపసర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు, ఎస్ఎంసి చైర్మన్ శ్రీను, గ్రామ సేకరేటరీ, బండెల రాజేందర్‌రెడ్డి, బండెల తిరుపతి రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ సంక్షోభం

15 రోజులుగా కనిపించని కౌన్సిలర్లు



- సమస్యలతో సతమతమవుతున్న జనం
- విహారయాత్రలో కౌన్సిలర్ల కాలక్షేపం
- పదవులను కాపాడుకునేందుకే చైర్మన్ తంటాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సరిగ్గా రెండు నెలల క్రితం రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఇంటింటి ప్రచారం చేశారు. ఒక్కో ఇంటిని రోజుకు పదిసార్లు తట్టారు. ప్రతి ఓటరును కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. తమ పార్టీ గెలిస్తే 24 గంటలు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని హామీల వర్షం కురిపించారు. తమ నాయకుడిని గెలిపించాలని విన్నవించారు. కానీ అధికార, ప్రతిపక్ష పార్టీలతో నిమిత్తం లేకుండా స్వతంత్ర అభ్యర్థులు సైతం ఇదే ప్రచారంలో మునిగి తేలారు. చివరికి ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ప్రభుత్వం మారింది. ఇక మున్సిపాలిటీల్లో అసలు ఆట మొదలెట్టారు. ప్రతిపక్ష పార్టీల చైర్ పర్సన్లే కాకుండా స్వపక్ష చైర్మన్లను దింపేందుకు సిద్ధమయ్యారు. కుర్చీ లాక్కునేందుకు గ్రూపులు కట్టారు. పదవుల పందెరంలో ప్రజలకు ముఖం చాటేశారు. 15 రోజులు కావస్తుంది. కౌన్సిలర్లు విహారయాత్రల్లో మునిగి తేలుతున్నారు. ఇది ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలోని పరిస్థితి. జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల మున్సిపాలిటీలో ఒక్క కౌన్సిలర్ కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. చివరకు గణతంత్ర దినోత్సవం వేడుకల్లోనూ వారి జాడ కరువైంది. మున్సిపాలిటీకి సంబంధించి మౌలిక వసతుల కల్పనే కాదు, పారిశుధ్య నిర్వహణ, ఆపదకాలంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ కీలక పాత్ర పోషిస్తుంది. మున్సిపల్ కౌన్సిలర్లపై మరింత బాధ్యత ఉంటుంది. కానీ మెజార్టీ కౌన్సిలర్లు ప్రజల సమస్యల పరిష్కరించాల్సిన వేళ ప్రజలను పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేయడం లేదు.

ఇదేం ప్రజా సేవ..?

ప్రభుత్వం మారింది. కొత్త పథకాలు అమల్లోకి వస్తున్నాయి. రైతుబంధు రావడం లేదు. నూతన పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు ప్రభుత్వ కార్యాయాల వద్ద వాకబ్ చేస్తున్నారు. వాటిని దరఖాస్తు చేసుకునే క్రమంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నిన్నటి వరకు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో లక్షలాది వినతులు ప్రభుత్వానికి చేరాయి. అయినా ప్రజలు ఇంకా అనేక అనుమానాలున్నాయి. వాటిని నివృత్తి చేసుకునేందుకు నిత్యం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ పేదలు తిరుగుతున్నారు. రేషన్ కార్డుల జారీపై ప్రజలు ఎదురు చూస్తున్నారు. కొత్త పింఛన్ల కోసం ప్రభుత్వ వైపు ఎదురు చూస్తున్నారు. ఆధార్ కార్డులు అనుసంధానం చేసుకునేందుకు సైతం ప్రజలు ఇటు రెవెన్యూ, అటు ఆధార్ కేంద్రాల వైపు పరుగులు పెడుతున్నారు. అధికారులకు మొరపెట్టుకుంటున్న సంబంధిత అధికారులు వారి సమస్యలు పెడచెవిన పెడుతున్నారు. ఈ తరుణంలో వారికి తగు భరోసా కల్పించడం, ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడం కౌన్సిలర్ల బాధ్యత. అటు అధికారులకు ఇటు ప్రజలకు మధ్య వారధులుగా పని చేయాల్సిన కౌన్సిలర్లు గత 15 రోజులుగా కనిపించడంలేదు. ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు.

కౌన్సిల్ మీటింగ్ సక్రమంగా జరగలే...

పాలకవర్గ ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తయింది. ఇన్నాళ్లు ఒక్కటన్న పాలకవర్గ సర్వసభ్య సమావేశాలు సక్రమంగా జరిగిన దాఖలాలు లేవు. సంపూర్ణ మెజార్టీ ఉన్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోనూ ఇదే తంతు. ఇక మెజార్టీ లేకపోయినా చైర్మన్ కుర్చీని సాధించుకున్న బీఆర్ఎస్‌లో సభ్యులు సైతం చైర్మన్‌కు సహకరించిన పాపాన పోలేదు. చివరకు చైర్మన్ కాంగ్రెస్‌లో చేరినా మార్పు లేదు. చైర్మన్ ఒంటెద్దు పోకడలే కారణం. చైర్మన్‌పై ఉన్న అసంతృప్తి కౌన్సిలర్లు ప్రజలపై చూపారు. చైర్మన్లపై తిరుగుబాటు జెండా ఎగరేస్తూనే ఉన్నారు. ఆయా మున్సిపాలిటీల్లో ఒక్క పాలకవర్గ సమావేశాన్ని కూడా నిర్వహించలేని పరిస్థితి. దాంతో ప్రజా సమస్యలు గాలికి వదిలేయబడ్డాయి. నాలుగు సంవత్సరాలు పూర్తయిన చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసానికి తెరలేపారు. ఇంకేముంది కౌన్సిలర్ల ప్రజలకు దూరంగా విహారయాత్రలో మునిగి తేలుతున్నారు. వచ్చిన పాలకవర్గానికయినా కౌన్సిలర్లు సహకరిస్తారన్న నమ్మకం ప్రజల్లో సన్నగిల్లుతోంది.

కౌన్సిలర్ల పై చర్యలు తీసుకోవాలి



ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరించాల్సిన తరుణంలో కౌన్సిలర్లు ప్రజలకు ముఖం చాటేశారు. తమ సమస్యలు చెబుకుందామంటే గత 15 రోజులుగా కౌన్సిలర్లు ఒక్కరు కూడా అందుబాటులో లేకుండా పోయారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే ందుకు ఎవరిని ఆశ్రయించాలో తెలియని పరిస్థితి. చివరికి గణతంత్ర దినోత్సవ వేడుకలకు కూడా హాజరు కాలేకపోయారంటే ప్రజాస్వామ్యం ఏ మేరకు పరిరక్షించబడుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలకు అందుబాటులో లేని కౌన్సిలర్లపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

మహేష్ మహారాజ్, ఖానాపూర్

గణతంత్ర వేడుకలను గౌరవించని కార్పొరేటర్లు మాకొద్దు

- కాంగ్రెస్ బండ్లగూడ ఎస్సీసెల్ అధ్యక్షులు పిఎస్‌కుమార్

నవతెలంగాణ-గండిపేట్



భాతర రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్యాన్ని విస్మరిస్తూ గణతంత్ర్య వేడుకలను గౌరవించకుండ దూరంగా ఉన్న కార్పొరేటర్లు మాకొద్దని బండ్లగూడ ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పీఎస్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యంగంతో గెలిచిన ప్రజాప్రతినిధులు 14 రోజులుగా ప్రజలకు దూరంగా ఉండటం సిగ్గుచేట్టన్నారు. ప్రజలు ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇస్తే పాలనను విస్మరించి జల్సాలు చేయడం దారుణమన్నారు. గణతంత్రం దినోత్సవం సందర్భంగా సెల్యూట్ చేయాల్సిన నాయకులు నోట్ల కట్టల చూట్టూ తిరగడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆలోచించి ప్రజా సేవ చేసేందుకు ప్రజల్లోకి రావాలన్నారు.



యువతను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో విజయం ఖాయం

- యూత్ అభివృద్ధికి రూ.60 వేల అందజేత
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్

నవతెలంగాణ-గండిపేట్

యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తే విజయం వారిదే ఖాయమని నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్ (కృష్ణ) అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కరించుకున్ని యువ చైతన్య యూత్‌కి అర్థిక సహాయంగా రూ. 60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మన్నే గండయ్య, తలారి మల్లేష్, రామేశ్వరం నర్సింహా, సింగిల్ విండో చైర్మన్ తొలుకట్ట కృష్ణ, నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, దుద్దాల రాజు, డాకూరి గణేష్, మన్నే చంద్రమౌలి, డప్పు రాకేష్, శంకర్, రవీందర్, యాదయ్య, స్వామిదాస్, మన్నే నరేందర్, ప్రకాష్, రాములు, యూత్ నాయకులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



గొల్ల కురుమల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించండి

- గొర్రెలు మేకల పెంపకం దారుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తలకొండపల్లి

గొర్రె పెంపకం దారుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని గొర్రెలు మేకల పెంపకం దారుల మండల అధ్యక్షులు వై చిన్న మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం అవరణంలో గొర్రెల మేకల పెంపకం దారుల క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే సంఘం జీఎంపీఎస్ అని, జీఎంపీఎస్ పోరాటాల ఫలితంగా జిల్లాలో అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి ఇమిడి తిరుపతి, మండల కమిటీ సభ్యులు ఎస్ రాములు, ఎం రామచంద్రయ్య, వి శ్రీశైలం అధికారి రఘు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

సర్పంచ్ సక్రి కిషన్ నాయక్

నవతెలంగాణ-తలకొండపల్లి

విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని జాతీయ ఆదర్శ గ్రామ సర్పంచ్ సక్రి కిషన్ నాయక్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దూర్ తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదవుతున్న విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా దాతల సహకారంతో ఆర్.సిరెడ్డి, టి అశోక్ గౌడ్, కోటేశ్వరరావు. సర్పంచ్ సక్రి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచితంగా క్రీడా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఘు నాయక్, ఉప సర్పంచ్ దేవి నరేష్ , ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాధ్యాయులు హేమలత, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, వార్డు సభ్యులు సరిత శ్రీను, రవి, శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి వజిత్, గ్రామ పెద్దలు కిషన్, పీక్య మల్లికార్జున్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండా వందనం సమర్పిస్తున్న పోలీసులు, ప్రజా ప్రతినిధులు **నవతెలంగాణ-ఆమనగల్**

ఫిబ్రవరి 16న జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్
- ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో
- మధ్యాహ్న భోజన జిల్లా విస్తృత సమావేశం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఫిబ్రవరి 16న జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ పాలకుల నుండి దేశాన్ని రక్షించడంలో కార్మికులదే కీలకపాత్ర అన్నారు. వారితో పాటు అనేక మంది మేధావులు, కర్షకులు, విద్యార్థులు అనేకమంది పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగిందన్నారు. ఇన్నేళ్ల స్వాతంత్ర్యంలో దేశంలో పేదరికం, విద్యా, ఉపాధి లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ పరం చేస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులు కాల రాస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేల చట్టాన్ని అమలు చేయాలన్నారు. భారత రాజ్యాంగంలో పొందు పర్చిన లౌకికవాదాన్ని ధ్వంసం చేస్తూ హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకొస్తుందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి చావులు వంటి కీలక అంశాలను ప్రజల నుండి మరల్చడానికి కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. ఈ తరుణంలో శ్రామికులమంతా ఏకమై ఫిబ్రవరి 16న జరుగుతున్న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కమిటీ ఎన్నిక

మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా నూతన కమిటీని 19 మందితో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా యెలమోని స్వప్న, జిల్లా అధ్యక్షులుగా అలివేల, కోశాధికారి సరిత, ఉపాధ్యక్షులు గణేష్, సహాయ కార్యదర్శి శ్రీను, సలహా దారులు జగన్ పద్మ, ఆఫీస్ బెరర్స్‌గా 7 మందితో కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, మధ్యాహ్న భోజన కార్మికులు భీమమ్మ, కళావతి, సావిత్రి, శిరీష, బేబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- సర్పంచ్ అంబటి ప్రభాకర్
- కోఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్ బహుమతులు అందజేత

నవతెలంగాణ-కొత్తూరు



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్సీపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాల వద్ద జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఆటల పోటీలకు బహుమతులు అందజేస్తున్న కోఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్ ఈ ఏడాది సైతం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఎంతో మంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఇప్పటినుండి సమాజం పట్ల అవగాహన పంచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎమ్మే బాలరాజు, వార్డు సభ్యులు కడల శ్రీశైలం, మల్లేశం, రాజు, సుధాకర్ రెడ్డి, సున్నాల బాలమణి, కడల మల్లమ్మ, గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా గోపాల్ నాయక్

- ప్రశంస పత్రాన్ని అందజేసిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-కొత్తూరు



జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా గోపాల్ నాయక్ ఎంపికయ్యారు. కొత్తూరు మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న గోపాల్ నాయక్ రైతులతో కలిసి మండలంలో వ్యవసాయ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గీత తదితరులు ఉన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకులు ఆయిళ్ళ శంకరయ్య గౌడ్







- కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఘనంగా ఆయిళ్ళ శంకరయ్య గౌడ్ 32వ వర్ధంతి
- కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించిన పలువురు ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన ఆయిళ్ళ శంకరయ్య గౌడ్ నిస్వార్థ ప్రజా సేవకులు అని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారు. శంకరయ్య గౌడ్ కుమారుడు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మైసిగండి గ్రామంలో జరిగిన శంకరయ్యగౌడ్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రముఖ వ్యాపారులు పాల్గొని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, కుటుంబ సభ్యులతో కలిసి ఆయిళ్ళ శంకరయ్యగౌడ్ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ఎలాంటి పదవులు ఆశించకుండా శంకరయ్య గౌడ్ ప్రజలకు చేసిన నిస్వార్థ సేవలు మరువలేనివని అన్నారు. ఈ ప్రాంతంలోనే ఉన్నత విద్యావంతునిగా పేరు పొందిన శంకరయ్య రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందే విధంగా కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఏ శివప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, ఎంపీపీలు పద్మారెడ్డి, కమ్లి మోత్య నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కొత్తూర్ కౌన్సిలర్ జాండగుడ కరుణశ్రీ, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, జగన్, సర్పంచులు తులసి రామ్, సుగుణ సాయిలు, ఎంపీటీసీ రాములు, రాష్ట్ర గిరిజన నాయకులు హన్మా నాయక్, హర్య నాయక్, సింగం నాగేష్ గౌడ్, తాలూకా గౌడ సంఘం అధ్యక్షులు చుక్క అల్లాజీ గౌడ్, కిషన్, హీరాసింగ్, దుద్యా, జవహర్ లాల్, మాజీ ఎంపీటీసీలు వెంకటేష్, లక్ష్మయ్య, మాజీ సర్పంచ్లు నరేందర్, శేఖర్ గౌడ్, గణేష్ గౌడ్, అమనాయక్, ఆయిళ్ళ కుటుంబ సభ్యులు ఆయిళ్ళ లక్ష్మమ్మ, పద్మశ్రీ, ఫలనేష్ గౌడ్, సుగంధ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, సురేందర్ గౌడ్, పుల్లయ్య, జగన్, పార్వతమ్మ, కరుణశ్రీ, ఉమాదేవి, యాదయ్య, సురేష్ గౌడ్, రేణుకా దేవి, కల్పనా దేవి, రాజేష్ గౌడ్, తేజ, రవి, శిరీష, రాజేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు


దర్గా ఖలీజాఖాన్‌లో జెండా కార్యక్రమంలో పాల్గొన్న కో ఆప్షన్ సభ్యులు మాలకీరత్నం


అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సంతోషిరాజీరెడ్డి



నవతెలంగాణ-గండిపేట్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకున్ని వాడవాడల్లో జాతీయా జెండాను ఎగురవేశారు. శుక్రవారం నార్సింగి, బండ్లగూడ, మణికొండ మున్సిపాలిటీల్లో ప్రభుత్వ, ప్రయివేటు, బస్తీల్లో వార్డుల్లో జాతీయా జెండాను ఎగురవేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అనాధికారులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు జెండా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ చేసిన గొప్ప త్యాగాలను స్మరించుకుంటూ సభలు, సమావేశాలు ఏర్పాటు చేశారు. జిల్లా, మున్సిపాలిటీ స్థాయిల్లో అధికారులను గుర్తించి అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు. మున్సిపల్ కార్యాలయాలు, మార్కెట్ కార్యాలయాలు, సింగిల్ విండో కార్యాలయాలు, వార్డు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కమిషనర్లు, ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ ఛైర్మన్లు, మేయర్ మహేందర్‌గౌడ్, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


జెండా కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్,కౌన్సిలర్లు


ఎంజీఐటీల్లో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపాల్


మంచిరువుల్లో జెండావిష్కరణలో పాల్గొన్న ముదిరాజ్ సంఘ సభ్యులు


కలెక్టర్ చేతుల మీదిగా అవార్డును అందుకుంటున్న గండిపేట్ సినీయర్ ఆసిస్టేండ్ నవీన్




కస్తూర్బా గాంధీ ట్రస్టుల్లో జెండా కార్యక్రమంల్లో పాల్గొన్న సిబ్బంది


నేక్నాంపూర్ (అల్కాపూర్ టౌన్ షిప్పుల్లో) కమ్యూనిటీ హాల్ వద్ద జెండావిష్కరిస్తున్న యువ నాయకులు రవికాంత్ పాల్గొన్న నాయకులు


ఖానాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు, అంగన్ వాడీ టీచర్లు


వట్టినాగులపల్లిలో జెండావిష్కరణల్లో పాల్గొన్న నాయకులు


లార్డ్ ఇంజినీర్ కాలేజీల్లో జెండావిష్కరిస్తున్న కాలేజీ యాజమాన్యం, పాల్గొన్న ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్


నార్సింగిలో జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు ఉషారాణి, అరుణ


పోలీసు ఆకాడామీల్లో జెండావిష్కరణల్లో పాల్గొన్న అప్ప డైరెక్టర్ పోలీసు ఉన్నతాధికారులు


చిన్నారులతో జెండావేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉషమ్మ


విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి


బండ్లగూడ 17 వార్డుల్లో జెండా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్


రంగారెడ్డి జిల్లా రీజినల్ ఆఫీసుల్లో జెండా అవిష్కరిస్తున్న జిల్లా కో ఆర్డీనేటర్ డాక్టర్ శారదావేంకటేష్, పాల్గొన్న అధికారులు


ఐదవ వార్డుల్లో జెండివిష్కరిస్తున్న కౌన్సిలర్ శివారెడ్డి


మార్కెట్ ఆవరణల్లో జెండావిష్కరిస్తున్న పాలక వర్గ పాల్గొన్న కౌన్సిలర్లు, డైరెక్టర్లు


హదర్షాకోట్ 16వ వార్డుల్లో జెండావిష్కరిస్తున్న కార్పొరేటర్ షాపూరం పుష్పమ్మ శ్రీనివాస్‌రెడ్డి


గౌలిదొడ్డిల్లో జెండావిష్కరణలో అంబేద్కర్‌కు పూల దండ వేస్తున్న ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి


ఖానాపూర్‌లో సహకార సంఘం ఆఫీసులో జెండావిష్కరిస్తున్న ఛైర్మెన్ తొలుకట్ట కృష్ణ పాల్గొన్న మాజీ సర్పంచులు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్


మణికొండలో జెండా కార్యక్రమంల్లో ఆర్‌కె, శ్రీరాంలు


కోకాపేట్‌లో జెండా కార్యక్రమంల్లో పాల్గొన్న కౌన్సిలర్ శివారెడ్డి పాల్గొన్న నాయకులు


క్యాంపు కార్యాలయలంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


మణికొండలో జెండావిష్కరిస్తున్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి


నార్సింగి మున్సిపల్ ఆఫీసుల్లో ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు పాల్గొన్న కమిషనర్


నార్సింగి ఆరో వార్డుల్లో జెండావిష్కరిస్తున్న కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్ పాల్గొన్న పాల్గొన్న వైస్ ఛైర్మెన్ కౌన్సిలర్లు


నార్సింగిలో జెండావిష్కరిస్తున్న క్యాతం ఆశోక్‌యాదవ్ పాల్గొన్న లక్ష్మీప్రవలికకిరణ్


జెండావిష్కరిస్తున్న మేయర్ పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర


జెండా కార్యక్రమంలో కమిషనర్‌తో కలిసి పాల్గొన్న పాలక వర్గ సభ్యులు

అభివృద్ధి పనులు ప్రారంభం







- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళ సమాఖ్య భవనం, రూ.10 లక్షలతో ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హల్ భోజన శాలను స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, జడ్పీ కో ఆప్షన్ మూజీ బూర్ రహేమాన్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి, ఉప్ప సర్పంచ్ అజీజ్, వార్డు సభ్యులు యాదయ్య, శ్రీను, పెంటయ్య గౌడ్, విజయ్ కుమార్, శ్రీరామ్, జంగయ్య, గిరి, కో ఆప్షన్ బుచ్చయ్య, సీసీ లక్ష్మయ్య, నాయకులు మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, మోహన్ లాల్, ప్రకాష్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రాఘవేందర్ గౌడ్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సంపత్, శ్రీశైలం, ప్రహ్లాదగౌడ్, రాధాకృష్ణ, రాజేందర్‌రెడ్డి, గౌస్, కృష్ణ, మహిళ సంఘం అధ్యక్షురాలు శోభ, జుబేధా బేగం, కల్పన, మంగమ్మ, చంద్రకళ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్ పోలీసులకు ఉత్తమ పోలీస్ సేవా పతకాలు

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ప్రసాద్ జీ, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ పోలీస్ (ఉత్కృష్ట) సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా ఏఎస్ఐ ప్రసాద్ జీ, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్యలు ఉత్తమ పోలీస్ (ఉత్కృష్ట) సేవా పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పతకాలను అందుకున్న ఏఎస్ఐ ప్రసాద్ జీ, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్యలను స్థానిక సీఐ శివప్రసాద్, ఎస్ఐ హరిశంకర్ గౌడ్, తోటి పోలీస్ సిబ్బంది అభినందించారు.

బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు

నవతెలంగాణ-కొత్తూరు



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. మండలంలోని ఐఓసీఎల్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బీసా సాయిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్మికులు, కర్షకులు ప్రవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్నటువంటి డ్రైవర్లు, వ్యవసాయ కార్మికులు, రైతు కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని తెలిపారు. అందుకు నిరసనగా ట్రేడ్ యూనియన్ సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయని అన్నారు. భారత్ బంద్‌కు సీఐటీయూ పూర్తి మద్దతు చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. అనంతరం ఐఓసీఎల్ డ్రైవర్స్ యూనియన్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బీసా సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా లింగం, కోశాధికారిగా భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా ఎన్ రాజు, కమిటీ సభ్యులుగా శ్రీను, దశరథ్, ఎర్ర శేఖర్, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాట్కో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు













నవతెలంగాణ-తలకొండపల్లి

మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రంగారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ శ్రీను, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీకాంత్, పశు వైద్యశాలలో డాక్టర్ అగ్నివేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్నేహ, గట్టుఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సైదమ్మ, ప్రాథమిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ ప్రతాప్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయంలో శ్రీదేవి, మండల పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, తలకొండపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో డోకురు ప్రభాకర్ రెడ్డి, రైతు వేదిక కార్యాలయంలో ఏఈఓ రాజు, మండల విద్యుత్ అధికారి ఏఈ కటారా, కస్తూర్బా గాంధీ పాఠశాలలో రేణుక, వివిధ గ్రామపంచాయతీలో సర్పంచులు వెల్జాల్ సంగీత శ్రీనివాస్ యాదవ్, దేవుని పడకల్ శ్రీశైలం, చౌదర్ పల్లి చంద్రయ్య, చెన్నారం స్వప్న భాస్కర్ రెడ్డి, గౌరిపల్లి నరేందర్ గౌడ్, పెద్దాపూర్ తండ సక్రి కిషన్ నాయక్, వెంకటాపూర్ తండా రమేష్, వెంకట్రావుపేట్ హైమావతి రమేష్, వెంకటాపూర్ రమేష్ యాదవ్, రాంపూర్ శ్యామ్ సుందర్ రెడ్డి, తుమ్మలకుంట తండా లక్ష్మణ్ నాయక్, జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, పద్మ నరసింహ, ఎంపీటీసీ హేమ రాజు, ఉప సర్పంచ్ పద్మ అనిల్, శేఖర్ యాదవ్, వార్డు సభ్యులు పాండు, విట్టల్, మల్లేష్, నరసింహ, కృష్ణ, అధికారులు ఏపీఓ కృష్ణ , శ్యామ్ సుందర్, రాధాకృష్ణ, తన్నయ్య, ఉప సర్పంచ్ వరలక్ష్మి రామాంజనేయులు, వార్డు సభ్యులు రమేష్ నాయక్, మల్యా నాయక్, రాములు, ఆనంద్, ప్రధానోపాధ్యాయులు కొండల రెడ్డి, ఉపాధ్యాయులు అరుణకుమారి, అంగన్‌వాడీ టీచర్ అనంతమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, స్కూల్ చైర్మన్ మల్లేష్, యూత్ కమిటీ మెంబర్స్ యువకులు విద్యార్థులు మహిళలు గ్రామ పెద్దలు నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఆమనగల్ పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం సమర్పిస్తున్న పోలీసులు
నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జెండా వందనం సమర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు
నవతెలంగాణ-ఆమనగల్



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా వందనం సమర్పిస్తున్న దృశ్యం
నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం సమర్పిస్తున్న దృశ్యం
నవతెలంగాణ-ఆమనగల్



కేశంపేట మండల తమసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ దృశ్యం
నవతెలంగాణ-కేశంపేట



ఆమనగల్ పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండా వందనం సమర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు
నవతెలంగాణ-ఆమనగల్



ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న ఫారూఖ్ హుసేన్

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ ఎంపీడీఓ మహమ్మద్ ఫారూఖ్ హుసేన్‌కు అరుదైన గౌరవం దక్కింది. జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికైన ఆయన శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీఓగా అవార్డును అందుకున్నారు.

సాంఘిక సంక్షేమ గురుకులలకు 5 అవార్డులు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్పీ ఆఫీసులో జరిగిన వేడుకల్లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు కలెక్టర్ నారాయణరెడ్డి మెరిటోరియస్ అవార్డులు ప్రదానం చేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, వికారాబాద్‌కు చెందిన ఐదుగురిని ఈ అవార్డు వరించడం పట్ల హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల సమన్వయ అధికారి డాక్టర్ శారదా వెంకటేష్, వికారాబాద్ జిల్లా సమన్వయ అధికారి పి.అపర్ణ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కె.చంద్రశేఖర్‌రెడ్డి ప్రిన్సిపాల్(కొండగల్), ఎం.నవనీత జె.యల్ (కొత్తగడి), వనమాల దీక్షిత్, పిజిటి (కొత్తగడి), చందర్ పీడీ (శివారెడ్డి పేట్), హరీష్ అగ్నిహోత్రి టీజీటీ (పరిగి)లు శుక్రవారం ఎస్పీ ఆఫీస్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డులను అందుకున్నారు.

విద్యార్థుల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తాం : ఎం.నవనీత జెఎల్ కొత్తగాడి

విద్యార్థులు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వారికి చదువుతోపాటు అన్ని విధాలుగా వెన్నంటు ఉండి వారిని ఉత్తమ పౌరులుగా విజ్ఞానవంతులుగా చేస్తున్నావం. ఈ అవార్డుతో మరింతగా వారి చైతన్యాన్నికి తోడ్పాటు అందించి వారిని ఉన్నత స్థానాలకు చేరేందుకు కృషి చేస్తాం. మాకు అన్ని విధాలుగా సహకరించి, మా ప్రగతికి కారకులైన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సమన్వయ అధికారి డాక్టర్ శారదా వెంకటేష్, వికారాబాద్ జిల్లా సమన్వయ అధికారి పి. అపర్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కయంజాల్ సహకార సంఘ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య శుక్రవారం తుర్కయంజాల్‌లోని కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు కొత్త రాంరెడ్డి, పాలకవర్గ సభ్యులు సామ సంజీవరెడ్డి, కుతాడ నర్సింగ్‌రావు, వంగేటి లక్ష్మ రెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, సంఘ సెక్రటరీ వై.రాందాస్, సంఘ సభ్యులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుర్కయంజాల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.



ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు వారిని ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.పాల్వాన్‌కుమార్, డిప్యూటీ సీఈవో సుభాషిని, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎల్‌డీఎం రాంబాబు, ప్రిన్సిపల్ మందారిక, జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది నులు లాల్, నిశాంత్, శ్రావణి, డీపీఆర్ఓ కార్యాలయ సిబ్బంది సతీష్, తదితరులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. జిల్లా ఖజానా అధికారి వెంకటరమణ అవార్డులు అందుకున్న సిబ్బందిని ప్రశంసించారు.

















క్రీడలు మానసిక ఉత్సాహానికి తోడ్పడతాయి

● మైనార్టీ నేత ఇక్బాల్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

క్రీడలు మానసిక ఉత్సాహానికి ఎంతగానో దోహదపడతాయని మైనార్టీ నేత మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శివరెడ్డిపేటలో మహబూబ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇక్బాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడల్లో రాణిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచిం చారు. స్నేహపూర్వకంగానే



క్రీడలు ఆడాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దత్తు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను ప్రజలు కాపాడాలి

● రైతుబంధు మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజలు రాజ్యాంగ విలువలను కాపాడాలని రైతుబంధు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్, సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రుర్‌లోని సహకార సంఘంలో ఆయన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగగౌడ్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు చాపల యాదగిరి, జక్క కష్ణారెడ్డి, శీలం లక్ష్మమ్మ, సంఘం సెక్రటరీ వై.రాందాస్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవం

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు.





ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసులు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు సేవలు అందిస్తూ రక్షణగా ఉంటూ నిరంతరం శ్రమిస్తున్న పోలీసుల సేవలకు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి ప్రశంస పత్రాలు అందజేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్సై ఎం.ప్రశాంత్ వర్ధన్, క్లూస్ టీం వి లక్ష్మణ్, ఎఎస్ పిసిసి సిహెచ్ నర్సింలు అందుకున్నారు.





ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పలువురు జాతీయ జెండాలు ఎగుర వేశారు. లింగంపల్లి, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్ డివిజన్లలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండాను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఆవిష్కరించారు.

కొండాపూర్ డివిజన్‌లో...

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్, అంజయ్య నగర్, బంజారా నగర్, రాజీవ్ నగర్, న్యూ పీజేఆర్ నగర్, ఓల్డ్ పీజేఆర్ నగర్, మార్తాండ్ నగర్, హనీఫ్ కాలనీ, రాజా రాజేశ్వరి నగర్ కాలనీ, ప్రేమ్ నగర్ ఏ, బీ బ్లాకులలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ జాతీయ జెండా ఎగురవేశారు.

గచ్చిబౌలి డివిజన్‌లో...

నల్లగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ పాల్గొని ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చందానగర్

పీజేఆర్ స్టేడియం చందానగర్‌లో రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్, స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్, బీఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తౌట్ రెడ్డి సంతోష్‌రెడ్డి, రామోస్ మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ నరసింహులు, రంగారెడ్డి జిల్లా చైర్మన్, స్పందన సేవా సంస్థ చైర్మన్ కొమ్ముల శ్యాము, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ బేగరి చెన్నయ్య, పీజేఆర్ స్టేడియం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిపాటి జైపాల్



నవతెలంగాణ-చందానగర్

గంగారాం, హుడా కాలనీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జనరల్ సెక్రెటరీ జెరిపెట్ జైపాల్ హాజరయ్యారు. సీనియర్ నాయకులు రాజేందర్, జావీద్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడేది రాజ్యాంగం

- కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజల హక్కులను కాపాడేది రాజ్యాంగమే అని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామంలో గల కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

'శ్రీ రామ్ శోభా యాత్రకు తరలి రావాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ నుండి గోపన్‌పల్లి రంగనాథ స్వామి దేవాలయం వరకు శనివారం ఉదయం నిర్వహించనున్న శ్రీ రామ్ శోభా యాత్రకు ప్రజల తరలిరావాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 ప్రారంభమైన యాత్ర నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ నుండి అపర్ణ సైబర్ కమ్యూన్, రాఘవేంద్ర, త్రిశాల, అపర్ణ సైబర్ లైఫ్, హిమ సాయ్ లేక్ వ్యూ, అపర్ణ సరోవర్ గ్రాండే, అపర్ణ సరోవర్, రాంకీ వన్ కాస్మోస్, గ్యాలాక్సీ, మంజీరా డైమండ్ టవర్, మంజీరా హెయిట్స్, హొనర్ వివాంతిస్, హొనర్ ఆక్వాంటిస్ ,ముప్పా, రంగనాథ్ స్వామి దేవాలయానికి చేసుకుంటుందని వివరించారు. ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ, బాపు నగర్ కాలనీలలో 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్‌లో....

నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్ శారదా విద్యానికేతన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నిజాముద్దీన్, స్కూల్ కరస్పాండెంట్ పూర్ణిమ భరత్, ప్రిన్సిపాల్ నీరజలు హాజరై వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చిన్నప్పటి నుండే రాజ్యాంగంపై అవగాహనా కలిగి ఉండాలని సూచించారు.

మియాపూర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాజ్ షరీఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు పి.శ్రావణ్‌కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అసిఫ్ పటేల్, సేవా దళ్ అధ్యక్షుడు వేదరాజు శేఖర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సమీర్ షరీఫ్, వీరందర్‌గౌడ్, మహ్మద్ తౌసీఫ్ అలీ, రాముగౌడ్, .శ్రీనివాస్, ఎం.విజయ్, ప్రభాకర్, విజయ్, నర్సింహ, షఫీ, ఇర్ఫాన్, అబ్రార్ షరీఫ్, అద్నాన్ షరీఫ్, నవాజ్, రియాజ్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.





75 మీటర్ల జెండాతో కవాతు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను దుండిగల్ క్యాంపస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' థీమ్‌తో విద్యార్థినులు భారతదేశ మ్యాప్ ఆకారంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఇది అతిపెద్ద మానవహారం. 75 మీటర్ల పొడవు గల భారతదేశ జెండాతో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో విద్యార్థులతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయం వ్యవస్థాపకులు, మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి భారతీయం సత్యవాణి, రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. భారతీయం సత్యవాణి మాట్లాడుతూ 75 మీటర్ల భారత జెండాతో కవాతు చేస్తూ వినూత్న రీతిలో గణతంత్ర దినోత్సవాన్ని జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం 2024 థీములు,'వికాస్ భారత్ 'భారత్ -లోక్ తంత్రకి మాతృక' ఈ గణతంత్ర దినోత్సవ పెరేడ్ లో మహిళా కేంద్రీకత - త్రి - సేవలను చేర్చడం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న కొడంగల్ గురుకుల గిరిజన విద్యార్థి

- గర్వంగా ఉంది : ప్రిన్సిపాల్ బలరాం



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలల సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌లో కొడంగల్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి పి.హరిచంద్ వివిధ అంశాలలో జూనియర్ విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థి మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం పురస్కరిం చుకుని గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్, డిప్యూటీ కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డిలు విద్యార్థికి పురస్కారంతోపాటు రూ.ఐదు వేల నగదు, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, ఉపాధ్యాయులు హరిచంద్‌ను సత్కరించారు. కొడంగల్ విద్యార్థి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరచడం అందరికీ గర్వకారణం అని, ఇది అందరి సహకారంతో సాధ్యపడిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

చందానగర్‌లో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చందానగర్

చందానగర్ డివిజన్ పరిధిలో 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఓం సాయి ఇంటర్నెట్‌లో గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ పట్టణంలోని ఓం సాయి ఇంటర్నెట్‌లో 75వ గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. స్వయం ఉపాధితో యువత ముందుకు వెళ్లాలని ఇంటర్నెట్ యజమాని ఆర్.అశోక్ సూచించారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అంబేద్కర్ చూపిన ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని తెలిపారు. మంచి మార్గాన్ని ఎంచుకొని స్వయం ఉపాధి కోసం కృషి చేయాలన్నారు.

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర



నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లా కేంద్రంలో డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ రవీందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారానే సబండ కులాలకు స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికం, సామాజిక, రాజకీయం, న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు మల్లికార్జున్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, అశోక్, వెంకటేష్, నాయకులు కృష్ణనాయక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావు, మియాపూర్ సీఐ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ రాజేంద్ర నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా దుర్గా నగర్, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన జెండా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి, ధర్మారెడ్డి, వెంకటేష్, ప్రేమ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రి పురం డివిజన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో..

డివిజన్ పరిధిలోని నైస్ హెూటల్ చౌరస్తా దగ్గర భవన నిర్మాణ కార్మిక సంఘం, ట్రాన్స్‌ఫోర్టు రంగ కార్మికులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో సీఐటీయూ రంగారెడ్డి



జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఫిబ్రవరి 16న జరగబోయే సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య అక్రమ్, రహీం, కాశీం సయ్యద్ అబ్బెబ్ నర్సింగ్, బాబురావు, జావిద్ భాయ్, ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు ఇస్మాయిల్ భాయ్, మస్తాన్, సలీం, జాంగిర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీ కొండా :

కాటేదాన్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, జోగి రవి, వెంకటరమణా గుప్తా, సంతోష్‌గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ సేవకు ప్రశంస పత్రం అందుకున్న సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ టంగుటూరి శ్రీను

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకల సందర్భంగా వికారాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ టంగుటూరి శ్రీనుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ ఎన్. కోటిరెడ్డి ప్రశంస పత్రాన్ని అందజేశారు. వికారాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉండి ఎలాంటి మచ్చ లేకుండా విధులు నిర్వహిస్తున్న టంగు టూరి శ్రీనుకు ప్రశంస పత్రం అందడం పట్ల పట్టణ ప్రజలు సంతోష పడుతున్నారు.

పేదలకు సేవ చేయడమే నా లక్ష్యం : సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ టంగుటూరి శ్రీను

75వ గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా



కలెక్టర్ ఎస్పీ ఎన్.కోటిరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ అవార్డు ద్వారా మరింత బాధ్యతతో పని చేస్తా. ప్రజలకు నిజాయితీగా.. నిస్వార్థంగా సేవలు అందిస్తూ వారికి రక్షణ కల్పిస్తాం. రాజ్యాంగ పరిరక్షణ విషయంలో నిరంతరం కృషి చేస్తాం. ఇలాంటి అవార్డులు పనిచేసే వారికి మరింత ప్రోత్సాహాన్ని మనోధైరాన్ని నింపుతాం.

నేడు గడ్డం చెన్నయ్య సంతాప సభ

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న జాన్‌వెస్లీ

నవతెలంగా-యాచారం

నేడు నక్కర్త మేడిపల్లిలో జరిగే కామ్రేడ్ గడ్డం చెన్నయ్య సంతాప సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంతాప సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్టు తెలిపారు. మండల పరిధిలోని పార్టీ బాధ్యులు, సభ్యులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కామ్రేడ్ గడ్డం చెన్నయ్య గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆయన చిన్నతనం నుంచే ఎర్రజెండా నాయకత్వం కింద పనిచేశారని గుర్తు చేశారు. కామ్రేడ్ గడ్డం చెన్నయ్య వెట్టిచాకిరి విముక్తి కోసం, కష్టజీవులకు కూలి రేట్లు పెంచాలని ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని తమ జీవితాంత ఎర్రజెండాకే అంకితం చేశారని కొనియాడారు. సభ అనంతరం ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.



విద్యార్థులకు బహుమతుల అందజేత

నవతెలంగాణ-కేశంపేట



గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం కేశంపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బిఎస్ఎస్ వరప్రసాద్ బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి జి.అంజలి కొండరెడ్డిపల్లి గ్రామం, రెండో బహుమతి స్వాతి కేశంపేట గ్రామం, మూడో బహుమతి వరుణ్ కేశంపేట గ్రామ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీపీ అనిత విజయ్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, సర్పంచ్ కొప్పు మంజుల యాదయ్య తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామ



సర్పంచులు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేస్తూ వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నాలుగు మండలాలకు



ముఖ్య కూడలిగా ఉన్న ఆమనగల్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని కచ్చితంగా నిర్మిస్తామని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆమనగల్ పట్టణంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని వైస్ ఎంపీపీ అనంతరెడ్డి ఎమ్మెల్యేను కోరాగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా సర్పంచ్ మంజుల యాదయ్య నూతన గ్రామపంచాయతీ భవనానికి ప్రహరీ గోడను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్తూరులో ఘనంగా గణతంత్ర వేడుకలు





- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



- ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన



పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. కొత్తూరు మున్సిపాలిటీ వద్ద చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జానకి, పోలీస్ స్టేషన్‌లో సీఐ నరసింహారావు తమ తమ సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శరత్ చంద్రబాబు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల కేంద్రంలోని షాపులో ఉన్న ఫర్టిలైజర్ నిల్వలను నిత్యం ఈపాస్‌లో నమోదు చేయాలని తహసీల్దార్ రంగారెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజు ఫర్టిలైజర్ షాపులకు నిర్వాహికులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజు , తహసీల్దార్ రంగారెడ్డి కలిసి ఫర్టిలైజర్స్ నిల్వలు స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల నిల్వలు యూరియా 59 మెట్రిక్ టన్ను, డిఏపి 25 మెట్రిక్ టన్ను, కాంప్లెక్స్ ఎరువులు 39 పెట్టి చాన్సు అందుబాటులో ఉన్నాయి, ఈపాస్ యంత్రం ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలి యాసంగి సీజన్ కు కావలసిన ఎరువులను గోదాములలో నిల్వ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కతో కలిసి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్



మేడారం సమ్మక్క సారక్క జాతరలో భాగంగా శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రితో కలిసి సమక్క సారక్క అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిరవహించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తమతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని మంత్రి సీతక్క సూచించినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మలే మల్లేష్ గౌడ్, కడ్తాల్ పట్టణ అధ్యక్షులు రాంచందర్ నాయక్, సీనియర్ నాయకులు సత్యం యాదవ్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో కడ్తాల్ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. త్వరలో వారి పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా స్థానిక పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్‌తో కలిసి గంప వెంకటేష్ గుప్తా సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ తోపాటు వార్డు సభ్యులను పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవర్గానికి సాగునీటి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖానాపూర్‌లో జీపీ నిధుల నుంచి రూ. 30 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను ప్రజలందరికీ అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం వారి ప్రాంతమైన కాళేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి పాలమూరు



రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. నియోజవర్గంలో మిగిలిపోయిన అన్ని గ్రామాలకు సీసీ, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి,భగవాన్ రెడ్డి, మాజీ ఎంపీపీ



లక్ష్మీదేవి రఘురాములు, సీనియర్ నాయకులు విడ్, రేణు రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సరిత , సర్పంచులు శ్యాంసుందర్ రెడ్డి, దాసరి కిష్టమ్మ , రమేష్ యాదవ్, వరలక్ష్మి రాజేందర్ రెడ్డి, రఘుపతి, నరేందర్ గౌడ్, ఎంపిటిసిలు సునీత సుదర్శన్ రెడ్డి, జోగు రమేష్, అంబాజీ, మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఉప సర్పంచ్



అజీమ్ , మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, జనార్ధన్, వెంకటయ్య స్థానిక నాయకులు శంకర్ నాయక్, చిన్న హరి మోహన్ రెడ్డి, రవి, నరసింహ, రామన్ గౌడ్, శివ స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాడవాడలో మువ్వన్నెల రెపరెపలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలో వాడవాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రధానకూడళ్లలో సైతం జాతీయ జెండాలు ఎగరేసి సంబురాలు



జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో అనంతరెడ్డి, కోర్టు ఆవరణలో న్యాయం మూర్తి జండా ఆవిష్కరణ చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ అంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కృపేష్ జండా ఆవిష్కరణ



చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ అన్వర్ జండా ఆవిష్కరణ చేశారు. ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు జండా ఆవిష్కరణ చేసి ప్రజలకు గణతంత్ర దినోత్సవం శు





భాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎంకేఆర్ ఫౌండేషన్ అధినేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఎగరవేశారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం ఆవరణలో ఈఈ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో ఏడీఏ సత్యనారాయణ రెడ్డి, మహిళా మాక్స్ ఆవరణలో బ్యాంకు అధికారి రాజు, ఐకేపీ ఆవరణలో ఏపీఎం రవీందర్ జెండా ఆవష్కరణ చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండిగారి రాములు, జెడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాడ్గులలో ఘనంగా గణతంత్ర వేడుకలు







నవతెలంగాణ-మాడ్గుల

మాడ్గుల మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల ఎదుట జాతీయ గీతాలను ఆలపిస్తూ జెండాలు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ నిరంజన్, పోలీస్ స్టేషన్ ఎదుట సీఐ రాజశేఖర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆయా కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో దివంగత కేంద్ర మాజీ మంత్రివర్యులు సూధిని జైపాల్ రెడ్డి విగ్రహం ఎదుట నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాడ్గుల ఎంపీటీసీ సభ్యులు, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులతో కలిసి జాతీయ జెండా విష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య, ఎంపీ టీసీలు ఏమీరెడ్డి జైపాల్ రెడ్డి, పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, పాలకూర్ల నారమ్మ బాల్‌రాజ్ గౌడ్, మాడ్గుల ఉపసర్పంచ్ మిద్దె రాములు, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో రాఘవులు, ఎంపీఓ వేజన్న, ఎంపీఓ నరసింహులు, ఏపీవో నర్సింగ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, వార్డు మెంబర్స్ కళ్ళు ముచ్చపు రెడ్డి, జిల్లెల రమేష్ యాదవ్, జింకల భాస్కర్, జడల అంజయ్య, కృష్ణయ్యగౌడ్, గౌని అరవింద్ గౌడ్, కొప్పుల వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదువుకుని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలి

- నోముల సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్



నవతెలంగాణ-మంచాల

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి, మంచిగా చదువుకుని తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం యూపిఎస్ నోముల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో అనుభవజ్ఞులేన ఉపాధ్యాయులు ఉన్నారనీ, అన్ని మౌలిక వసతులు ఉన్నాయన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తారి రాజీరెడ్డి, ఉపసర్పంచ్ దూసరి లావణ్య చెన్నయ్యగౌడ్, బహుమతుల దాత చింతక్రింది వీరేష్, వార్డు సభ్యులు సిద్దన్నగారి వెంకట్‌రెడ్డి, చిత్రం సునీత, గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు చింతక్రింది చక్రపాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రుక్మిణీ, మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ పల్లాటి జగన్, విద్యార్థుల తల్లదండ్రులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు చేవెళ్ళలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృత సమావేశం

- టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జహీర్ అజాద్

నవతెలంగాణ-మంచాల



రేపు చేవళ్ళల్లోని మారిక హైస్కూల్‌లో నిర్వ హించే టీఎస్‌యూటీఎఫ్ రంగా రెడ్డి జిల్లా విస్తృత సమా వేశం నిర్వహిస్తున్నామనీ, ఈ సమావేశానికి సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జహీర్ అజాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9.30 గంటలకు పతాక ఆవిష్కరణ, ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందనీ, ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

విద్యతోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించొచ్చు..



- సర్పంచ్ కె శ్రీనివాస్
- పదో తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ బుక్స్ అందజేత

నవతెలంగాణ-మొయినాబాద్

విద్యతోనే అత్యున్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని తోల్కట్ట గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాస్ అన్నారు. తోల్కట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండావిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ స్టడీ మెటీరియల్ ఆల్ఇన్‌వన్ బుక్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు చిత్తశుద్ధితో చదివి, మంచి ర్యాంకులు సాధించి, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మొయినాబాద్

మండల కేంద్రంలోని మేడిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ధూది ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి జాతీయ జెండాను ఆవి ష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులు, గ్రామస్తులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. పాఠశాలలో



విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉపన్యాసాలు దేశభక్తి గీతాలు ఆలపించి గ్రామస్తులను మురిపించారు. క్రీడా పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాకారం అంజయ్య, ఉపసర్పంచ్ జొన్నాడ శంకర్, యువజన సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కోరే కలమ్మజంగయ్య



నవతెలంగాణ-ఆదిభట్ల

ప్రతి పౌరుడు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కోరే కలమ్మజంగయ్య అన్నారు. శుక్రవారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, ఏఈ ఆంజనేయులు, ప్రధాన ఉపాధ్యాయులు డాక్టర్ వరకాల పరమేశ్ , అంగన్‌వాడీ టీచర్, బిల్ కలెక్టర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

అప్పారెడ్డిపల్లి లో డ్రయినేజీ నిర్మాణ పనులు



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో రూ. 3 లక్షల 50 వేల మండల పరిషత్ నిధులతో అంతర్గత మురుగు కాలువ నిర్మాణా పనులను ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి , గ్రామ సర్పంచ్ పల్లేటి పద్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి బాణావత్ తిరుపతి, వార్డు సభ్యులు గౌరవరం వెంకట్ రెడ్డి , కాస జంగయ్య, పందుల మహేష్, గ్రామస్థులు నామ్ రాంరెడ్డి, ఉడుతల యాదయ్య, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మండలంలోని మిర్జాగూడ ఇంద్రారెడ్డి నగర్ పాఠశాలలోని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రవీందర్‌గౌడ్, ఉప సర్పంచ్ శాంతికిషన్ సింగ్, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు వై.ప్రవీణ్ కుమార్ కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వై.చిట్టమ్మ, శారద, సురేందర్ రెడ్డి, కమలమ్మ, రాజుగౌడ్, నరసింహగౌడ్, గోపాల్‌నాయక్, ఒగ్గు అంజయ్య, ద్రోణాచారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.





అంబేద్కర్ సేవలు మరువలేనివి

కౌన్సిలర్ కామాండ్ల యాదగిరి

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్ కామాండ్ల యాదగిరి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పాశం సురేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ రావుల అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతూరి శంకరయ్య, కళ్ళెం సాయిగౌడ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌నగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామ లెనిన్‌నగర్ కాలనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో వార్డు సభ్యులు చిమర్ల గాలమ్మ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్టు సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలో వార్డు సభ్యులు చిమర్ల గాలమ్మ జాతీయ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు పెసరి గాయల జంగారెడ్డి, అనంగళ్ళ యాదయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి సలాం, కాలనీ వాసులు జోగు నర్సింహ, కొండిగారి శంకరయ్య, పుల్లగల్ల గోపాల్, కొండిగారి బుచ్చయ్య, జోగు శేఖర్, బడ్డు విజయ్, కొండిగారి శ్రావణ్ కుమార్, ఏర్పుల వీరేష్, అనుపాటి గణేష్ తదితరులున్నారు.

ఘనంగా మువ్వన్నల రెపరెపలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామపంచాయతీలో సర్పంచ్ సుమిత్ర మోహన్ రెడ్డి జాతీయ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీతా, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు విట్టల్, మాజీ సర్పంచ్, అడివయ్యా నర్సింలు, ఎలిమెల ఆనంద్, కో-ఆప్షన్ సభ్యులు గౌండ్ర సత్యం, గోపాల్‌చారి, రాజునాయక్, దేవల నాయక్, ఎజాస్, భిక్షపతి, వెంకటేష్, పి.పాపయ్య మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.



కందుకూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కందుకూర్ మండల్ బాచుపల్లి లో జాతీయ జెండావిష్కరించిన అధికారులు, నాయకులు,తదిరతులు

నవతెలంగాణ-కందుకూరు

75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు కందుకూరు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆర్డీవో సూరజ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ గోపాల్, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మంద జ్యోతి పాండు, సహకార సంఘం కార్యాలయం ఆవరణలో సింగల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, కందుకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ విష్ణువర్ధన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణలు

కందుకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.దాసర్లపల్లి గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో ఆ గ్రామ సర్పంచ్ పోలేమోని బాలమణి అశోక్ ముదిరాజ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



టీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఎస్ మహేశ్వరం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

టీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఎస్ మహే శ్వరం పాఠశాలలో ప్రిన్సి పాల్ ఈమణి శ్రీలక్ష్మి ఆధ్వ ర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కొక్కో, వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం నాయకులు శ్రీకాంత్ రెడ్డి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీవోల ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు







నవతెలంగాణ-కందుకూరు

ఉత్తమ సేవలు చేసినందుకు కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు, కందుకూర్ తహసీ ల్దార్ గోపాల్, ఏపీవో రవీందర్‌రెడ్డికి గణ తంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

సురంగల్ ,మొయినాబాద్ సొసైటీ ఆధ్వర్యంలో

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మొయినాబాద్

సురంగల్, మొయినాబాద్ సహకార సంఘం కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురంగల్ మొయినాబాద్ సహకార సంఘం చైర్మన్ మంధాడి చెంద్రారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని చైర్మన్ చెంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దర్గా మహేందర్, డైరెక్టర్లు, కసాలరాంరెడ్డి, పి.జగన్మోహన్‌రెడ్డి, పి.నర్సింహారెడ్డి, యు.శ్రీనివాస్, పి యాదయ్య, కె నర్సింహారెడ్డి, పి. రాఘవేందర్‌రెడ్డి, ఎస్.అనిత, జి.గంగమ్మ సిహెచ్ భూపాల్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



31

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు నిమ్మగల్ల వీరయ్య గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ సీఎం నర్సింలు బాధిత కుటుంబానికి రూ.5 వేలు అందించారు.బట్టు రమేష్, వీర్లపల్లి మోహన్, పసుల రాములు తదితరులున్నారు.

'రాజ్యాంగం అమలైన రోజే గణతంత్ర దినోత్సవం





నవతెలంగాణ-దోమ

దేశానికి స్వాతంత్రం వచ్చిన వెంటనే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవ ఉత్సవం ప్రారంభమయిందని సర్పంచ్ కె.రాజిరెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామంచాయతీలో జెండా ఎగురవేసి విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందిచారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బీలక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాజాపాష, ఉప సర్పంచ్ గోపాల్‌గౌడ్, పంచాయతీ సభ్యులు మహిళా సంఘాల అధ్యక్షులు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో వి ద్యార్థుల ఆర్థిక సాయం చేయడంతో పాఠశాల యాజమాన్యం సర్పంచ్‌ని సన్మానించారు.

బుద్లాపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బుద్లాపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని గ్రామ సర్పంచ్ జే.మరోనీ బాయిపాండు నాయక్, ఉపసర్పంచ్ రుక్మిణి తులసీరామ్ నాయక్, గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోవర్ధన్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ యాదయ్య, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, గ్రామ కారోబార్ నరేష్, వార్డ్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





నవతెలంగాణ-పరిగి

75వ గణతంత్ర వేడుకల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోమున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జెండా ఎగరవేశారు. 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా జెండా ఎగరవేస్తున్న జడ్పీటీసీ హరి ప్రియ ప్రవీణ్ రెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, ప్రయివేట్ కళాశాలలు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఖుదావంధపూర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-పరిగి

మండల పరిధిలోని ఖుదావంధపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన అయూబ్ రూ.15,000, సుబ్బారెడ్డి రూ. 10,000, రఘువీరా రెడ్డి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పరిగి పట్టణానికి చెందిన పాత్రికేయుడు భాస్కర్ బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జమున మాట్లాడుతూ డబ్బులు అందరితో ఉన్న అందరిలో దానగుణం ఉండదు అన్నారు. కొందరు దాతలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి అకాల మరణం తీరనిలోటు'





నవతెలంగాణ-కుల్కచర్ల

ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి అకాల మరణం తీరనిలోటని పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం మండలం బండవెల్కిచర్లలోని రవీంద్ర భారతి పాఠశాల, ఘనపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో రోడ్డు ప్రమా దంలో మృతిచెందిన ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ సంతాపం తెలిపారు. పలువురు మాట్లాడుతూ..ఎంతోమందికి మార్గదర్శిగా యువకులను, విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్మారెడ్డి మృతి బాధాకరమని సమాజానికి తీరని లోటున్నారు.

'ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు'





నవతెలంగాణ-దోమ

మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డి దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో 10/10 వచ్చే విద్యార్థులకు రూ.10 వేలను ప్రోత్సాహకంగా ప్రధానోపాధ్యాయులు రాములు అందజేశారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డినీ శాలువాతో పాఠశాల బృందం సన్మానించింది. కార్యక్రమంలో సర్పంచ్ కే.రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా, పాఠశాల చైర్మన్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులను కొనసాగించాలి



మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

పంచాయతీ ఎన్నికలు అయ్యే వరకు సర్పంచ్లను కొనసాగించాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణ కేంద్రంలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులను సన్మానించారు. ఈ నెలలో సర్పంచ్ ల పదివి కాలం పూర్తి అవుతున్న సందర్భంగా రోహిత్ రెడ్డి ఆయన నివాసంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ హయాంలోనే 5 ఏండ్లు సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచుల కృషి ఎనలేనిదన్నారు. 98 గ్రామాల సర్పంచులను రోహిత్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరు, కోట్‌పల్లి మండలాల సర్పంచుల, మండల పార్టీ అధ్యక్షులు నాయకులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి







నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తాండూరు పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం తాండూరు మున్సిపల్ 15వ వార్డు శ్రీ సీతా రామచంద్ర స్వామీ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధారూర్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు











నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామం ప్రైమరీ స్కూల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్‌లు, బహుమతులను కాంగ్రెస్ యువ నాయకులు కావలి ప్రకాష్ పంపిణీ చేశారు. తన సొంతనిధులతో ప్లేట్లు, నోట్‌బుక్స్, ఇతరత్ర బహుమతులు పంపిణీ చేశారు. కాశీరామ్, మల్లేశం, రాములు, క్రిష్ణ, యాదయ్య, ప్రేమ్ కుమార్, ఇబ్రహీం, నర్సిములు, బిచ్చయ్య, రాజు, ఆనంద్, కే.మహేందర్, రవి ఉన్నారు.

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జైదుపల్లి హనుమంత్ రెడ్డి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోస్నం సుజాతవేణుగోపాల్ రెడ్డి, మండలం వైస్ ఎంపీపీ, విజయ్ నాయక్, మున్నూర్ సోమారం ఎంపీటీసీ, రవి, ధారూర్ సర్పంచ్ చంద్రమౌళి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాగారం గ్రామం సన్ షైన్ ప్రైమరీ స్కూల్ లో వేడుకల్లో కరస్పాండెంట్ బాలయ్య పాల్గొన్నారు.

75 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ధర్మాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్‌తో పాటు జై భీమ్ అధ్యక్షులు బుడ్డా నర్సింలు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి కిషన్, జై భీమ్ అధ్యక్షులు బుడ్డ నరసింహులు, యువత, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ -బంట్వారం

75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు.మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ సరళ రెడ్డి ఆధ్వర్యంలో ,కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్పెషల్ అపిసర్ శైలజ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రభాకర్ అధ్వర్యం లోమండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్



ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో పోలీస్ స్టేషన్ అవరణలో ఎస్సై ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పిఎసిఎస్‌లో చైర్మన్ రాం చంద్రరెడ్డి అధ్వర్యంలో గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్ అధ్వర్యంలోవివిధ గ్రామాలలో సర్పంచ్ లు, నాయకులు అధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-తాండూర్ రూరల్

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ తారాసింగ్ మండల పరిషత్ కార్యాలయావరణలో మండల అభివృద్ధి అధికారి సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయావరణలో ఏడీ రుద్రమూర్తి, పశువర్ధక శాఖ ఆవరణలో ఏది ప్రభు రాజు ఐసీడీఎస్ కార్యాలయావరణలో సీడీపీఓ రేణుక మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, ఉపాధి కార్యాలయావరణలో ఏపీవో నరోత్తం రెడ్డి, మహిళా మండల సమైక్య భవనం ఆవరణలో ఏపీఎం ఆనంద్ పంచాయతీరాజ్ కార్యాలయావరణలో ఏడీ వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాలలో కేడి రమేష్ ఎల్మకన్నా, పిఎసిహెచ్ కార్యాలయావరణలో సీఈఓ శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ తాండూర్ ఎంపీపీ అనితా రవీందర్ గౌడ్ జడ్పీటీసీ మంజుల వెంకటేశం వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతితులు పాల్గొన్నారు.

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-చౌడాపూర్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చౌడాపూర్ తహసీల్దార్ కార్యాలయంతో పాటు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు, యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా రతన్ సింగ్

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రతన్ సింగ్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అన్నపూర్ణ కు గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి డిపిఓ తరుణ్ చేతుల మీదగా వీరికి ఉత్తమ అధికారులుగా ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశంస పత్రాలు అందజేసి మమ్మల్ని ప్రోత్సహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్‌గా విజయేందర్

నవతెలంగాణ-తాండూరు రూరల్



తాండూరు మండల తాహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విజయేందర్ తో పాటు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజిరెడ్డికి. గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లింగా నాయక్ చేతుల మీదగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

మల్కాపూర్‌లో జాతీయ పతాకావిష్కరణ

నవతెలంగాణ -తాండూరు రూరల్

తాండూరు మండలం మల్కాపూర్‌లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పథకాన్ని సర్పంచ్ విజయలక్ష్మి పండరి ఆవిష్కరించారు.

సర్పంచులకు సన్మానం



నవతెలంగాణ -తాండూరు రూరల్

ఈనెల 31 తో సర్పంచుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు లోని ఆయన నివాసంలో తాండూరు మండల సర్పంచులకు శాలువా పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.

గుండ్లమడుగు జెండా పండుగ

నవతెలంగాణ -తాండూరు రూరల్



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తాండూరు మండలం గుండ్లమడుగుతండలో సర్పంచ్ దశరథ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

సేవ చేసే లక్ష్యం ప్రతి ఒక్కరికి ఉండాలి



చర్చి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత రెడ్డి

నవతెలంగాణ -తాండూరు రూరల్.

సేవ చేసే లక్ష్యం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని తాండూరు పరిసరాల్లో గత 25 సంవత్సరాలుగా మిరాకిల్ గ్యాస్పల్ చర్చి వ్యవస్థాపకులు స్టీవెన్ సతీష్ కుమార్ పేదలకు అందిస్తున్న సేవలతో పాటు సరైన మార్గాన్ని చూపించడం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత రెడ్డి అన్నారు శుక్రవారం తాండూరు మండలం ఖంజాపూర్ శివారులో గల మిరాకిల్ గ్యాస్పల్ చర్చి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొన్నారు



75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం దాదాపుర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయకుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దోమ మండలం కాంగ్రెస్ నాయకులు,దాదాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

యాచారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





జాతీయ జెండాలు ఎగురవేసిన ప్రముఖులు



నవతెలంగాణ-యాచారం

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ, ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మిలు కలిసి జాతీయ జెండావిష్కరించారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తి పైన నినాదాలు చేశారు. అనంతరం సహకార సంఘం, పోలీస్ స్టేషన్ కార్యాలయాల పైన జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్య పీఏసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సీఐ సైదయ్యా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.





నక్కలపల్లిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నవతెలంగాణ-మొయినాబాద్

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలోని వీధుల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గ్రామ సర్పంచ్ బసవపురం స్వప్న అంజయ్య గౌడ్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్, బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జాతీయ జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక పాఠశాల మరియు డ్వాక్రా భవనము, అంగన్వాడి కేంద్రాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు యువత,అంగన్వాడీ టీచర్ కాంతమ్మ డ్వాక్రా సంఘం మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిన్నషాపూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మొయినాబాద్

మహనీయుల అడుగుజాడల్లో నడవాలని వార్డు సభ్యులు చేగురి ప్రవీణ్ గౌడ్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని చిన్న షాపూర్ గ్రామంలో గ్రామస్తులందరూ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని



ఆలపించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని,వారి అడుగుజాడల్లో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునీత, అంగన్వాడి టీచర్ ప్రియాంక, గ్రామస్తులు శ్రీరామ్ రెడ్డి అంజిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , మహేందర్, విజయ్, రవికుమార్ మల్లారెడ్డి ఉపేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, మాణిక్ రెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అండాపూర్ గ్రామంలో



నవతెలంగాణ-మొయినాబాద్

మండలంలోని అండాపూర్ గ్రామంలో సర్పంచ్ బూర్గు రవళి గోపికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గ్రామ సర్పంచ్ గుండాల నవనీత రాజు



నవతెలంగాణ-మొయినాబాద్

మండలంలోని హేతుబార్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండాల నవనీత రాజు ఆధ్వర్యంలో శుక్రవారం 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. గ్రామస్తులంతా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం నాయకులు గుండాల రాజు, సంఘం మహిళలు, గ్రామ పెద్దలు ,యువత, చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





రెడ్డిపలిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సర్పంచ్ బసగాళ్ల కరుణాకర్ గౌడ్

నవతెలంగాణ-మొయినాబాద్

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బసగళ్ల వినీత కరుణాకర్ గౌడ్ జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.







గురుకుల విద్యాలయం మహేశ్వరం పాఠశాలలో గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-కందుకూరు





